అటు వానరాలు.. ఇటు శునకాలు

రోడ్డుపై కోతులు

రోడ్డుకు అడ్డంగా పశువులు

- కూడళ్లలో పశువుల సంచారం
- నగరంలో మార్పు... శూన్యం
- కమిషనర్ ఆదేశాలూ అమలు కావు

కోల్‌సిటీ, ఆగస్టు 25: 'స్వచ్ఛదనం..పచ్చదనం.. పేరుతో ఇటీవల అధికారులు ఆర్భాటంగా కార్యక్రమాలు చేపట్టారు... ఇది నిరంతర ప్రక్రియ అని ప్రకటించారు. కానీ వారం తర్వాత ఎప్పటిలాగే మామూలే అయ్యింది. మరోవైపు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ పశువుల సంచారం. అటు వానరాలు.. ఇటు శునకాల గుంపు మధ్య నుంచి రాకపోకలు సాగించడానికి నగర ప్రజలు జంకుతున్నారు. ఇది ప్రస్తుతం రామగుండం నగర పాలక సంస్థ పరిస్థితి. శిథిలావస్థలో ఉన్న రోడ్లతో నగర ప్రజలు ముప్పుతిప్పలు పడుతుండగా, అటు రోడ్లపైన పశువుల సంచారంతో తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. ఇక వానరాల చేష్టలతో నగర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్లపై శునకాల దాడులు సాగుతూనే ఉన్నాయి. 15 రోజుల క్రితం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో పశువులు, కోతుల బెడదను తప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ పరిస్థితి మారకపోగా, తీవ్రత మరింత పెరిగింది.

శతమర్కటం...పితలాటకం...

కోతి చేష్టలు..చూడటానికి వినోదంగా ఉంటున్నా, వాటి ఆగడాలను నగర ప్రజలు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరణ్యంలో ఉండాల్సిన కోతులు జనారణ్యంలో కలిసిపోతున్నాయి. మొదట్లో అక్కడక్కడ కొద్దిగా కనిపించిన కోతులను నగర ప్రజలు వినోదంగా చూశారు. రోజురోజుకూ వాటి సంఖ్య పెరిగిపోతున్నది. నగరంలో ఎటు చూసినా కోతుల సైన్యం విస్తరించింది. అటవీ ప్రాంతాల్లో పండ్ల చెట్లు లేకపోవడంతో ఆకలి బాధలు భరించలేక పట్టణాలకు మకాం మార్చాయి. ఇళ్లలో చొరబడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. రహదారులపై స్వైర విహారం చేస్తున్నాయి. గోదావరిఖని జవహర్‌నగర్‌లోని సింగరేణి స్టేడియంను ఆవాసంగా చేసుకొని నిత్యం ఉదయం, సాయంత్రం వ్యాయామానికి వచ్చే వాకర్స్‌పై విరుచుకు పడుతున్నాయి. మిగతా సమయాల్లో ఆకలి తీర్చుకునేందుకు ఇండ్ల మీదుగా పలు కాలనీలను చుట్టు ముడుతున్నాయి. వాటిని అడ్డుకుంటే కొన్ని సందర్భాల్లో కూడా దాడులు చేస్తున్నాయి.

గోదావరిఖని తిలక్‌నగర్‌లో ఇదీ పరిస్థితి

రోడ్లపైనే పశువులు... శునకాల గుంపులు...

నగరంలో రోడ్లపై ఎక్కడ చూసినా పశువులు.. శునకాల సంచారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పది రోజుల క్రితం తిలక్‌నగర్, రమేష్ నగర్ ఏరియాలో ఓ ఆవు హడలెత్తించింది. రోడ్లపై కనిపించిన ప్రతి ఒక్కరిని పరుగులు పెట్టించింది. దీంతో పదుల సంఖ్యలో పలువురు గాయాల పాలయ్యారు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని చాకచక్యంగా ఆవును నిర్బంధించి పట్టుకెళ్లారు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగాయి. రాజేష్ థియేటర్ నుంచి మొదలు ఫైవింక్లయిన్, తిలక్‌నగర్, రమేష్‌నగర్, జవహర్‌నగర్, చౌరస్తా తదితర ప్రాంతాల్లో రోడ్లపైనే పశువులు తిష్టవేసి ఉంటున్నాయి. దీనితో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక శునకాల దాడులు షరామామూలే.

కమిషనర్ ఆదేశాలు బేఖాతరు...

కాగా, ఈ సమస్యలపై 20 రోజుల క్రితం నగర పాలక సంస్థ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ సమావేశమై ఆదేశాలు జారీ చేశారు. ముందుగా పశువుల యజమానులకు నోటీసులు జారీ చేయాలని, స్పందించకపోతే వెంటనే వాటిని ఇతర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. రోడ్లపై తిరుగుతున్న శునకాలు, కోతుల బెడదను కూడా పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలు పరిష్కారం కాకపోగా, తీవ్రత మరింత పెరిగిపోతున్నది. నగర ప్రజల ఇబ్బందులు మాత్రం తీరడం లేదు.

రైలు పట్టాలపై యువకుడి శవం

హత్యా.. ఆత్మహత్యా ?

ఓదెల, ఆగస్టు 25: పొత్కపల్లి– బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని యువకుడి శవం పడి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సుమారు 35–40 ఏళ్లు ఉంటాడని, యువకుడి తల పూర్తిగా నుజ్జు నుజ్జు అయి పడి ఉంది. ఒంటిపై పూల నలుపు రంగు షర్ట్, స్కై బ్లూ జీన్స్ ప్యాంట్, కుడి చేతి పైన ఐ లవ్ వై ఎస్ఓయూ (ఇంగ్లీష్‌లో) అని పచ్చబొట్టుతో రాసి ఉన్నట్లు పేర్కొన్నారు.మృతుడి ఆచూకీకి సంబంధించిన ఏలాంటి ఆధారాలు లేవు. దీంతో హత్య చేసి రైలు పట్టాల పై పడేశారా లేదా ఆత్మహత్య చేసుకున్నాడా అని అనుమానిస్తున్నారు. శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. వివరాలకుమంచిర్యాల రైల్వే ఎస్ఐ సుధాకర్, హెడ్‌కానిస్టేబుల్ సంపత్‌లను సెల్ నంబర్ 8712658596, 8328512176 లలో సంప్రదించాలని సూచించారు.

ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి బైఠాయింపు

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు25: మండలంలోని పెద్దంపేటలో ఓ యువతి ఆదివారం ప్రియుని ఇంటి ఎదుట బైఠాయించింది. గ్రామస్తులు తెలిపిన వివరాలి ఉన్నాయి. పెద్దంపేటకు చెందిన యువతి, అదే గ్రామానికి చెందిన యువకుడితో కొన్ని రోజులుగా ప్రేమ వ్యవహారం కొనసాగుతుంది. కాగా తనను పెండ్లి చేసుకోవాలంటూ యువతి ప్రియుడిని నిలదీయడంతో సదరు యువకుడు ముఖం చాటేశాడు. దీంతో యువతి ప్రియుని ఇంటి ఎదుట బైఠాయించింది. సదరు యువకుడి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి పరారయ్యారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని యువతిని కౌన్సిలింగ్ కోసం పోలీస్‌స్టేషన్ కు తీసుకెళ్లారు.

FORM NO,10
Notice of Application for Succession Certificate (R. 18, of Ch. V. Vol.)
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT AT MANTHANI
SOP N0.1 of 2024
Between:
Peyyala Swaroopa and another ...Plaintiff
AND
1. The G. M, RG-II SCC Ltd.
2. To whom so ever it may concern ...Respondents
To
1). The G. M, RG-II SCC Ltd.
2). To whom so ever it may concern.
Notice is hereby given that on 02-08 2024. Application was made to this court by name Peyyala Swaroopa W/o. Late P. Shankar, R/o Siddapalli for the grant to her of certificate under Part-I of the Indian Succession Act.
With respect to certain depts. And securities of gratuity, FBIS etc. pending in Singareni Company RG-II SSC Ltd., Godavarikhani, and that the day of 06-09-2024 has been fixed for the hearing there of when you are at liberty to appear and oppose the same.
And also taken notice that you are required in person and file application or petition for the said purpose or else exparte order will be passed.
Date: 2nd day of August, 2024.
Sd/- MEKALA MALLESHAM YADAV, B.Sc.,LL.B
Advocate
Shanthinagar, Peddapalli Cell:9848410499

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మారథాన్‌లో కమిషనరేట్ ఎస్ఐ ప్రతిభ

ఎస్ఐ రవిప్రసాద్

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 25: హైదరాబాద్ రన్నర్ ఆధ్వర్యంలో నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మారథాన్ లో రామగుండం పోలీసు కమిషనరేట్‌లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రవిప్రసాద్ నిర్ధేశిత సమయంతో పూర్తిచేసి శభాష్ అనిపిం చుకున్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టంగా భావించే ఈ మారథాన్ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా 1,625 మంది పోటీల్లో పాల్గొన్నారు. హైదారాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు 42 కిలో మీటర్లు ఆరున్నర గంట ల్లో పూర్తి చేయాల్సి ఉంది. ఎస్ఐ రవిప్రసాద్ కేవలం 5గంట ల్లో పూర్తిచేసి మెడల్ సాధించాడు. గతంలో ముంబై హాఫ్ మారథాన్‌లో పాల్గొన్న విజయవంతంగా పూర్తి చేశాడు. ఈ సారి అత్యంత ప్రతిభ చూపిన ఎస్ఐ యువతకు స్ఫూర్తి నిలిపేందుకు పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు.

పోస్టర్ విడుదల

గోదావరిఖని/జ్యోతినగర్, ఆగస్టు 25: ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి కోరారు. ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఎన్టీపీసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ పోరాటాలను రూపొందించుకోవడానికి హైదరాబాద్‌లో ఈ నెల 31, సెప్టెంబర్ 1,2 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి చిలుక శంకర్, పీవోడబ్ల్యూ పట్టణ అధ్యక్షురాలు బీ సరోజన, నాయకురాళ్లు పీ కవిత, కనుకలక్ష్మి, జ్యోతి, టీ లక్ష్మీ ఉన్నారు.

రామగిరి, ఆగస్టు 25: ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభలను విజయవంతం చేయాలని పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రజిత కోరారు. సెంటినరీ కాలనీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆదివారం మహాసభల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎం.పద్మ, లక్ష్మీ, సావిత్రి, భాగ్య, తిరుమల, రాణి, పుట్ట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆదివరహా క్షేత్రంలో భక్తజన సందోహం

కమాన్‌పూర్, ఆగస్టు 25 : మండలకేంద్రంలోని సుప్రసిద్ధ ఆదివరహాస్వామి పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తజనులతో కిటకిటలాడింది. మండల పరిసర ప్రాంతాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రావణ మాసం కావడంతో భక్తుల రద్ధీ ఎక్కువగా ఉంటున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

భీమన్న ఉత్సవాలు ప్రారంభం

ధర్మారం,ఆగస్టు25: మండలంలోని ఖిలావనపర్తిలో ఆదివారం భీమన్న ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు మూడేళ్లకోసారి భీమన్న ఉత్సవాలను నిర్వహి స్తుంటారు. ఉదయం భీమన్న గుట్ట నుంచి దేవుడి గదను ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో గ్రామానికి తీసుకు వచ్చారు. వీధుల్లో ఊరేగించిన అనంతరం గదను గ్రామంలోని పెద్దమ్మ గుడిలో ఉంచారు. సోమవారం తెల్లవారు జామున గోదావరిలో జలాభిషేకం చేసిన తర్వాత గదను తిరిగి గుట్టపైకి తీసుకురాను న్నారు. గుట్టపై వరద పాశం వండి నైవేద్యం సమర్పించనున్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 25: రామ గుండం రైల్వేస్టేషన్ ఏరియాలో కొలువైన నల్లపోచమ్మతల్లి సహిత బంగారు పోచమ్మతల్లి బోనాల జాతర ఆదివారం కన్నుల పండువల జరిగింది. భక్తులు కుటుంబసమేతంగా బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. ఇక్కడ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు కలవేని మల్లేశం, మడక లింగమూర్తి, సాంబయ్య, అవినాష్, సమ్మ య్య, కనకలక్ష్మి, శాంత, భాగ్య, స్వరూప, మహేష్, వీరాచారి, ఉదయ్, భక్తులు ఉన్నారు.

సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్

గోదావరిఖని, ఆగస్టు 25: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని పలు సమస్యల పరిష్కారం కోసం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సింగరేణి ఆర్జీ–1, 2 జీఎంలతోపాటు ఉన్నతాధికారులతో ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని రోడ్లు, లైటింగ్, డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ టెండర్ పనులను ఆయా కాంట్రాక్టర్లతో త్వరితగతిన పనులు పూర్తి చేయించాలన్నారు. మైనార్టీల కబ్రస్తాన్ పెండింగ్ పనులను పూర్తి చేయించాలని కోరారు. సింగరేణి కాలనీల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రపరచాలన్నారు. డబుల్‌బెడ్ రూమ్‌లకు అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

రామగుండం ఎన్టీపీసీకి పురస్కారాలు

అవార్డులు అందుకుంటున్న రామగుండం ప్రాజెక్టు హెచ్ఆర్

జ్యోతినగర్, ఆగస్టు 25: రామగుండం ఎన్టీపీసీకి ప్రతిష్టాత్మకమైన ఐదు టస్కర్ జాతీయ అవార్డులు లభించాయి. కేరళలోని కోజికోడ్ తాజ్‌గేట్‌వేల్ జరిగిన టస్కర్ అవార్డుల కార్యక్రమంలో కేరళ ప్రభుత్వ పీడబ్ల్యూడీ, పర్యాటక శాఖ మంత్రి పీఏ మహమ్మద్ రియాజ్ రామగుండం ఎన్టీపీసీ తరుపున హెచ్ఆర్ సీనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ ప్రజ్ఞాన్ ప్రియదర్శిని, కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ రూపాలి రంజన్ అవార్డులను అందుకున్నారు. గోల్డ్‌మెడల్ పురస్కారంలో గ్రామీణ క్రీడల పర్ఫామెన్స్, యాడ్ ఫిల్మ్‌తో ప్రాజెక్టు సోషల్ అవేర్‌నెస్, హెచ్ఆర్ పనితీరుకు గాను మూడు అవార్డులు లభించాయి. కాంస్య పురస్కారంలో ప్రజలతో హెచ్ఆర్ కమ్యూనికేషన్, సామాజిక బాధ్యత సీఎస్ఆర్ ఇన్నోవేషన్‌పై అందిస్తున్న విశిష్ట సహకారానికి గాను రెండు పురస్కారాలు లభించాయి.

విష జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

మంథని, ఆగస్టు 25: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామాల్లో జ్వరాలు ప్రబలకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నా. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం లేదని, స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించడం లేదన్నారు. ప్రత్యేక అధికారులు కనీసం గ్రామాలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రత్యేకాధికారుల పాలనతో గ్రామాల్లో పాలన కొరవడిందన్నారు. అదే విధంగా పీహెచ్‌సీల్లో సైతం సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

రమణయ్యకు కళారత్న పురస్కారం

కోల్‌సిటీ, ఆగస్టు 25: కోలిండియా స్థాయి కళాకారుడు, సింగరేణి రామగుండం ఓసీపీ–3 కార్మికుడు కనకం రమణయ్యను కళారత్న పురస్కారం వరించింది. ప్రపంచ జానపద దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, కళా రవళి కల్చరల్ అసోసియేషన్ 24వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి కళోత్సవాలను నిర్వహించారు. కళా రంగంలో నిష్ణాతులైన 30 మంది కళాకారులను తెలంగాణ కళారత్న–2024 అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఇందులో జానపద కళా రంగంలో విశిష్ట ప్రతిభ కనబరుస్తూ కోలిండియా స్థాయిలో తన కళా ప్రదర్శనలతో గుర్తింపు పొందిన గోదావరిఖనికి చెందిన సీనియర్ జానపద కళాకారుడు, గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య ను నిర్వాహకులు తెలంగాణ కళారత్న–2024 అవార్డు ప్రదానం చేసి అభినందించారు. తన ప్రతిభ కు ప్రోత్సాహంగా ఈ అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులు విష్ణుదాస్, గోపాల్ రావు, రాజు, పంజాల రామ్‌నారాయణలకు రమణయ్య కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న రమణయ్యను స్థానిక కళాకారులు, సింగరేణి ఓసీపీ–3 అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

బీపీ మండల్ ఆశయాలను సాధించాలి


బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 25: బీపీ మండల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకుడు ఆకుల స్వామి వివేక్‌పటేల్, మారం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద బీపీ మండల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దేశానికి బీపీ మండల్‌కు భారత రత్న ఇవ్వాలని ఇమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు నాగరాజు, రాములు, చంద్రమౌళి, లింగయ్య, చంద్రకుమార్, సాయి, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం,ఆగస్టు25: బీసీ రిజర్వేషన్ పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ (బీపీ) మండల్ 106వ జయంతి ఉత్సవాన్ని ఆదివారం ధర్మారంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ సంఘాల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొత్త నర్సింహం, వేల్పుల నాగరాజు, ఒడ్నాల శంకరయ్య, మూల మల్లేశం గౌడ్,జెల్లా సంపత్,ఆవుల మహేశ్, అమరవెల్లి నారాయణ,ఆవుల రాజేశం, ఆడెపు శ్రీనివాస్,బోరే మధు,మందపల్లి తిరుపతి,మందపల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

క్రీడాకారులకు టీషర్టులు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

క్రీడా రంగానికి పెద్ద పీట

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 25: రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్‌లోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా ఖో ఖో శిబిరాన్ని ఎమ్మెల్యే ఆదివారం సందర్శించారు. క్రీడాకారులకు టీ షర్టులు, క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మినీ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తాత్కాలిక మరమ్మతులకు విధులు కేటాయిస్తామన్నారు. సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లుగా విరాజిల్లుతుందన్నారు. ఎంతో మంది క్రీడా కారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి సుల్తానాబాద్‌కు ఖ్యాతిని నలు దిశలా విస్తరించారన్నారు. కార్యక్రమంలో డీవైఎస్వో సురేశ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి– రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా–కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం రవీందర్, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

బీసీల సమస్యలను పరిష్కరించాలని ..

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మనోజ్ గౌడ్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును మర్యాదపూర్వకంగా కలిశారు.నియోజకవర్గంలోని బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణరావు మనోజ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాశ్ రావు, సంతోష్ రావు, సంజీవ్ గౌడ్, శ్రీనివాస్, సతీశ్ రావు, అజయ్ యాదవ్ ఉన్నారు. సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో పలువురు బీసీ నాయకులు మనోజ్‌ను సన్మానించి శుభాకాంక్షలను తెలిపారు

ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

మాట్లాడుతున్న దారబోయిన నరసింహం

జూలపల్లి, ఆగస్టు 25 : కాచాపూర్‌లోని కోదండ రామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం కోరారు.ఆలయంలో ఆదివారం గ్రామస్తులు, హనుమాన్ భక్తులతో కలిసి నరసింహం దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో పురాతన ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. కాగా ఆలయ నిర్మాణ పనులకు కళ్లెం శైలేందర్‌రెడ్డి, కళ్లెం రాజేశ్వర్‌రెడ్డి కలిసి రూ. 2 లక్షలు, దారబోయిన నరసింహం, దారబోయిన మధుకర్ కలిసి రూ. 1.28,016 లక్ష , తీగుల్ల సంకీర్తనఅజేయ్ రూ. 50,016 వేలు, మారుపాక శ్రీలతకుమార్ రూ. 30,116 వేలు, పద్మనరేందర్ రూ. 20,116 వేలు, నేరేడుగొమ్మ హరి రూ. 15,126 వేలు, బట్టు నిర్మలరాజయ్య రూ. 10,116 వేలు, బ్రహ్మనపెల్లి లక్ష్మికిరణ్ గేట్లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయల కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మాజీ ప్రజాప్రతినిధులు గండు సంజీవ్, బంటు ఎల్లయ్య, కాసర్ల రాజ్‌కుమార్, బైరెడ్డి మధుకర్, కొమ్మ పోశాలు, బండి స్వామి, కళ్లెం మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

యువత గంజాయికి దూరంగా ఉండాలి

కమాన్‌పూర్, ఆగస్టు 25: యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని గోదావరిఖని టూ టౌన్ సీఐ ఎం ప్రసాదరావు, కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాదరావు సూచించారు. మండలంలోని రొంపికుంటలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాలు, గంజాయి, సైబర్ నేరాలతో పాటు మంత్ర తంత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ.. నేటికీ గ్రామాల్లో మూఢనమ్మకాలు కొనసాగుతున్నాయని, వాటి వీడాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ఎవరైనా ఫోన్ చేసి ఓటీపి అడిగితే చెప్పకూడదని అన్నారు. గ్రామాల్లో యువత పెడదారిన పడుతున్నారని, గంజాయి, డ్రగ్స్, మద్యానికి అలవాటు పడుతున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాజీ సర్పంచ్ కట్కం రవీందర్, నాయకులు చిందం తిరుపతి, కమ్మగోని మల్లయ్య, సిబ్బంది వెంగళ శ్రీనివాస్, గ్రామస్తులున్నారు.

నేడు కృష్ణాష్టమి వేడుకలు

గోదావరిఖని, ఆగస్టు 25: రామగుండం యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖనిలో కృష్ణాష్టమి వేడుకలు చేపడుతున్నట్లు కార్పొరేషన్ అధ్యక్షుడు పాతపల్లి రవికుమార్ యాదవ్, ప్రధానకార్యదర్శి లింగయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేశ్ యాదవ్ తెలిపారు. సంఘం భవన్‌లో ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం సాయంత్రం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో 40అడుగుల శ్రీ కృష్ణుడి చిత్రపటాన్ని ఆవిష్కరించి వేడుకలు చేపడుతామన్నారు. వేడుకలకు యాదవులు, కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా నలుమాసు ప్రభాకర్

మంథని, ఆగస్టు 25: ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా మంథనికి చెందిన నలుమాసు ప్రభాకర్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌ను మున్నూరు కాపు మహాసభ జిల్లా కన్వీనర్ ఇనుముల సతీశ్, కాంగ్రెస్ నాయకులు రావికంటి సతీశ్ లతో పాటు పలువురు ఆర్యవైశ్యం సంఘం నాయకులు, కాంగ్ర